

శుక్రవారం ⬩ 8 ⬩ మార్చి ⬩ 2024


సాక్షి టాక్‌షోలో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సభ్యులు, విద్యార్థినులు

అధికార తేజం

భద్రతే బాధ్యతగా..


ఎస్పీ రాధిక


అదనపు ఎస్పీ జి.ప్రేమ్‌కాజల్


డీఎస్పీ వై. శృతి

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు మహిళా పోలీసు అధికారులు ఉత్తమసేవలందిస్తున్నారు. జిల్లా ఎస్పీగా జీఆర్ రాధిక, అదనపు ఎస్పీగా డాక్టర్ జి. ప్రేమ్ కాజల్, శ్రీకాకుళం డీఎస్పీగా వై.శృతి వారి వారి విధుల్ని సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. జిల్లాలో ఎస్పీ నుంచి కానిస్టేబుళ్ల వరకు 114 మంది ఉన్నారు. వీరికి అదనంగా మహిళా హోంగార్డులు 81 మంది ఉన్నారు.

– శ్రీకాకుళం క్రైమ్

విధి నిర్వహణలో ప్రత్యేక మార్కు


తమీమ్ అన్సారియా, కమిషనర్

శ్రీకాకుళం నగరపాలక కమిషనర్ తమీమ్ అన్సారియా తనదైన శైలిలో విధుల్లో తన మార్కు వేసుకున్నారు. సమస్య ఎక్కడ ఉందంటే అక్కడ తక్కున వాలిపోయి పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటంలో తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండో ఐఏఎస్ అధికారిణిగా విధుల్లో చేరారు. గతంలో శోభారాణి కమిషనర్‌గా కొంతకాలం పనిచేశారు.

–శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)

60 శాతం మహిళలే


డాక్టర్ బి.మీనాక్షి, డీఎంహెచ్‌ఓ

జిల్లాలో ఐసీడీఎస్ తర్వాత అధిక సంఖ్యలో వైద్యారోగ్య శాఖలోనే మహిళలు విధుల్లో ఉన్నారు. క్షేత్ర స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న ఉద్యోగుల్లో 60 శాతానికి పైగా మహిళలే పనిచేస్తున్నారు. ఇలాంటి శాఖలో తోటి మహిళగా ఉన్నతాధికారిగా పనిచేయడం ఎంతో ఆనందంగా సంతృప్తిగా ఉంది. వైద్యుల్లో కూడా మహిళలు అగ్రభాగాన ఉన్నారు. జిల్లాలో మొత్తం 650 మందికి పైగా ఉద్యోగులంటే 380 మంది వరకు మహిళలే ఉన్నారు. – డాక్టర్ బి.మీనాక్షి, డీఎంహెచ్‌ఓ

–అరసవల్లి

విశ్వ విద్యాలయంలోనూ..


కేఆర్ రజని

జిల్లాలో ఉన్నత విద్యా సంస్థ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయానికి కూడా ఓ మహిళ వైస్ చాన్స్‌లర్‌గా ఉన్నారు. ప్రొఫెసర్ కేఆర్ రజని వర్సిటీని ముందుండి నడిపిస్తున్నారు. ఆమెను జనవరి 18న బాధ్యతలు స్వీకరించారు. మహిళలు నిర్ణయాధికారం, సాధికారత రెండింటికీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె చెబుతున్నారు. సమాజం గర్వపడేలా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చెప్పారు.

– ఎచ్చెర్ల క్యాంపస్

స్త్రీమూర్తి.. స్వయంశక్తి

ఆడపిల్లకు చదువు ఎందుకన్న వివక్ష ఇప్పుడు లేదు.. పిల్లను బయటకి పంపితే ఏమవుతుందోనన్న బెంగ కూడా లేదు.. కూతురిని చదివించాలని ఉన్నా అడ్డుపడే ఆర్థిక ఇబ్బందుల సంకెళ్లు ఇప్పుడు తెగిపోయాయి. కారణం.. వివక్షను రూపుమాపే చైతన్యం, రక్షణ కల్పించి ధైర్యం చెప్పే దిశ యాప్, ఇబ్బందుల సంకెళ్లు ఛేదించే పథకాలతో అన్ని విధాలుగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వ అండతో మహిళా లోకం స్వయంశక్తితో ఆకాశమే హద్దుగా ఎదుగుతోంది. ఇళ్లు ఇస్తూ, స్వయం ఉపాధి కల్పిస్తుండటంతో పాటు రాజకీయ అధికారంలోనూ సముచిత భాగస్వామ్యం లభిస్తుండటం నిజమైన మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

సీఎం వైఎస్ జగన్ ఓ టార్చ్ బేరర్



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనాకాలంలో నేను నా జీవితంలో తొలిసారి ప్రజాప్రతినిధిగా ఎన్నికవ్వడం మరపు రాని అనుభవం. చట్టసభల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమలు అనే అంశాన్ని నిజ జీవితంలో ఆచరణలో చూపిన సీఎం వైఎస్ జగన్. మహిళా సాధికారత అంశంలో జాతీయస్థాయిలో టార్చ్‌బేరర్‌గా నిలిచారు. బీసీ కులానికి చెందిన నన్ను జెడ్పీ చైర్‌పర్సన్‌గా నియమించడం జగనన్న చలవే.

– పిరియా విజయ, జెడ్పీ చైర్‌పర్సన్,

- కవిటి, ఎల్.ఎన్.పేట, కంచిలి


మహిళా దినోత్సవంలో సత్కారాలు

ప్రతి రోజూ మహిళా దినోత్సవమే

శ్రీకాకుళం అర్బన్: విద్య ద్వారా సమాజంలో సమూల మార్పులు వస్తాయని ఎస్పీ జీఆర్ రాధిక అన్నారు. శ్రీకాకుళం అంబేడ్కర్ ఆడిటోరియంలో శ్రీకాకుళం జిల్లా స్త్రీ, మహిళ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియాతో కలిసి ఆమె పాల్గొన్నారు. మార్చి 8 మాత్రమే కాదు ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. అతివలు అభివృద్ధి చెందిన నాడు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.

శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ తమీమా అన్సారియా మాట్లాడుతూ స్త్రీ అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమన్నారు. ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సూపర్‌వైజర్‌లు కలిపి 6050 మంది వరకూ మహిళలు ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రజని, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎంవీ పద్మావతి, అంగన్‌వాడీ సీడీపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకైక మహిళా ఎమ్మెల్యే..



జిల్లాలో ఏకైక మహిళా ఎమ్మెల్యేగా నాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నాకు జగనన్న మంచి అవకాశం ఇచ్చారు. ఆయన ప్రోత్సాహంతోనే గిరిజన గూడలన్నీ తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా. నా కుమార్తె రెడ్డి వేదిత ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం నార్త్ ఈస్టు ఢిల్లీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

– రెడ్డి శాంతి, ఎమ్మెల్యే, రెడ్డి వేదిత ఐఏఎస్

సొంత అన్నలా..



మహిళలందరినీ సీఎం వైఎస్ జగన్ సొంత అన్నదమ్ముడిలా ఆదుకుంటున్నారు. ఆయన ఉన్నారనే ఆత్మ విశ్వాసం మహిళల్లో మెండుగా ఉంది. మహిళా సాధికారతకు సీఎం వైఎస్ జగన్ ఎంతగానో కృషి చేస్తున్నారు.

– డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ కేంద్రమంత్రి.

అద్వితీయ రీతిలో..



జిల్లాలో వరుసగా రెండు సార్లు ఎన్నికైన ఏకైక మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ప్రత్యేకతను సొంతం చేసుకొన్నారు. ఈమె మున్సిపాలిటీలో గల సమస్యలను జిల్లాలోని పార్టీ పెద్దలు, మంత్రులు తద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ చరిత్రలో అత్యధిక విద్యార్హత ఎంఎస్సీ, ఎంఫిల్ కలిగిన ఏకైక చైర్‌పర్సన్‌గానూ ఆమె నిలిచారు.

ఆమేయం


శ్రీకాకుళం కల్చరల్:

సరికొత్తగా సాగుతూ



శ్రీకాకుళానికి సమీపంలోని సింగుపురం గ్రామంలో ఉంటున్న దూసి అన్నపూర్ణ సేంద్రీయ వ్యవసాయంలో పట్టు సాధించి నూతన వంగడాల పరిశోధనలో కృషి చేస్తున్నారు. లాయర్‌గా కూడా ఆమె సేవ లందిస్తున్నారు. శ్రీకాకుళంలోని ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థను స్థాపించి 100 మందికి పైగా రైతులను సభ్యులుగా చేర్చారు. సాగు పద్ధతులు మార్చేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు. సీజీటీ సభ్యులకు విత్తనాలు, ద్రవ జీవామృతం, సేంద్రియ ఫెర్టిలైజర్లు మొదలైన ఉత్పత్తులను అందిస్తున్నారు.

ఆమె గళమున..



పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన రోణంకి మీనాక్షి తెలుగు అధ్యాపకురాలిగా పొందూరులోని ఒక ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్నారు. ఈ కాలంలో కూడా ఆమె హరికథలకు జీవం పోస్తున్నారు. ఎనిమిదేళ్ల వయసు నుంచి కళపై ఉన్న ఇష్టంతో కొనసాగిస్తున్నారు. శివలీలలు, సీతారామ కల్యాణం, నర్తనశాల, కృష్ణరాయభారం, హనుమత్ సత్యాగ్రహం, శ్రీనివాస కల్యాణం, పందిరిపాట కథలైన ధర్మాంగధర చరిత్ర, గంగా దేవి కల్యాణం, శశిరేఖా పరిణయం, లక్ష్మణమూర్ఛ, సత్యహరిశ్చంద్ర కథలు పాడుతారు.

నాట్య మయూరి



నాలుగు దశాబ్దాల నృత్య ప్రస్థానం. 40కుపైగా దేశాల్లో ప్రదర్శనలు. 13 నృత్య రూపకాల (బ్యాలెట్స్) రూపకర్తగా ఖ్యాతి. సంప్రదాయ కూచిపూడి గురుకులానికి అధినేతగా గుర్తింపు.. వెరసి స్వాతీ సోమనాథ్. జిల్లాకు చెందిన ఆమె 1980లో కూచిపూడిలో అరంగ్రేటం చేశారు. సుమతి కౌసిల్ వద్ద మొదట నేర్చుకున్నారు. కూచిపూడిలో ఎంఫిల్ ఉస్మానియా యూనివర్సిటీలో, ఎంపీఏ కూచిపూడిని సెంట్రల్ యూనివర్సిటీలో చేశారు. నాట్యమే ఊపిరిగా బతుకుతూ నృత్యరీతిని కాపాడుతున్నారు.

సేవా స్ఫూర్తి..



మదర్ థెరిసా స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అరసవల్లికి చెందిన డి.హేమలత. చిన్న నాటి స్నేహితులతో కలసి హెల్పింగ్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశారు. సంస్థ తరఫున పేదవారికి ఆహారం, కేన్సర్ రోగులకు వైద్యం, వికలాంగులకు, వితంతువులకు షాపులు పెట్టించి స్వయం ఉపాధి కల్పిస్తున్నారు. ఈమె ప్రస్తుతం గార మండలం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు సుమారుగా రూ.10లక్షలు ఖర్చు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

దశదిశలా ప్రగతి

- ప్రభుత్వ పథకాల్లో మహిళలకు భాగస్వామ్యం భేష్
- 'సాక్షి' టాక్ షోలో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు



టెక్కలి:

మొబైల్‌లో ఫేస్‌బుక్ ఉన్నా లేకున్నా దిశ యాప్ మాత్రం ఉండాలి. అమ్మానాన్నలకు ఆర్థిక స్తోమత లేకున్నా ఆడపిల్ల చదువు మాత్రం కొనసాగాలి. డిగ్రీ పట్టాలు అందుకోకపోయినా మహిళలకు ఆర్థిక స్వాతంత్య్రం మాత్రం కావాలి.. టెక్కలి డిగ్రీ కాలేజీ విద్యార్థినుల మనోభావాలివి. అతివల అభివృద్ధికి ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలుస్తున్న నేపథ్యంలో కాలేజీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' టాక్ షో నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ మనోగతాన్ని ఇలా వ్యక్తపరిచారు.

ఫేస్‌బుక్ కంటే..

ఆడపిల్లలు మొబైల్‌లో స్నాప్ చాట్, ఫేస్ బుక్ కంటే దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ఎంతో ఉత్తమం. ఇలాంటి రక్షణ యాప్‌ను అందజేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. – బి.గౌతమి, డిగ్రీ విద్యార్థిని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి.

దిశతో ఎంతో మేలు



ప్రభుత్వం రూపకల్పన చేసిన దిశ యాప్ మహిళలు, బాలికల సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతోంది. దిశ యాప్ ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి. – జి.డిల్లేశ్వరి

బాల్య వివాహాలు తగ్గాయి



ఒకప్పుడు ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేసి వారికి భవిష్యత్ లేకుండా చేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో బాల్య వివాహాలు తగ్గుముఖం పట్టాయి. అంతే కాకుండా ఆడపిల్లలు స్వేచ్ఛగా చదువుకుంటున్నారు.

– ఎస్.హారిక

ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది



ఒకప్పుడు మా గ్రామాల్లో చదువుకునే ఆడపిల్లలు ఎంతో తక్కువగా ఉండేవారు. ఇప్పుడు ప్రతి ఆడపిల్లను చదివిస్తున్నారు. ఇదంతా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహమే.

– ఎస్.మంజుల

సాక్షి Talk Show

ప్రభుత్వ చర్యలు బాగున్నాయి



బాలికల విద్య కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో బాగున్నాయి. వారి చదువుకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ ప్రత్యేకంగా చెప్పాలి. – డాక్టర్ వైవీసీహెచ్ లీలాపద్మజ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి

అతివల అభ్యున్నతి



మహిళా సాధికారత దిశగా విద్యా సంస్థల్లో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి. గతం కంటే ఇప్పుడు బాల్య వివాహాలు ఎంతో తగ్గుముఖం పట్టాయి.

– రోషిణి పట్నాయక్

జిల్లాలో రికార్డు స్థాయిలో 11,59,255 మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోగా 3,15,960 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మహిళా నాయకులు

జిల్లా జనాభా 24,10,819

పురుషులు	మహిళలు
12,00,112	12,10,707

ఓటర్ల సంఖ్య 18,59,910

పురుషులు	మహిళలు	ఇతరులు
9,22,442	9,37,329	139


కంచిలి: కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

అతివలకు సర్కారు అండ



- జగనన్న ఆసరాలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 30 మండలాలు, నాలుగు పురపాలక సంఘాల పరిధిలో నాలుగు విడతల్లో కలిపి 42,374 మహిళా స్వయం శక్తి సంఘాల్లోని 4,54,111 మంది సభ్యులకు రూ.1238.65 కోట్లు అందజేశారు.
- చేయూత కింద తొలివిడతలో 1,54,490 మంది, రెండో విడతలో 1,59,968, మూడో విడతలో 1,75,592, నాలుగో విడతలో 1,77,314 మందికి రూ.1220.09 కోట్లు అందజేశారు.



- కాపు నేస్తం కింద తొలి విడతలో 4523, రెండో విడతలో 4432, మూడో విడతలో 4774 మందికి, నాలుగో విడతలో 5430 మంది మహిళలకు రూ.28.52 కోట్లు ప్రయోజనం చేకూర్చారు.
- సున్నావడ్డీ రాయితీ కింద మొత్తం నాలుగు విడతల్లో 47,359 మహిళా స్వయం శక్తి సంఘాల్లోని 5,43,545 మందికి రూ. 146.70 కోట్లు అందజేశారు.
- జిల్లాలో 75,840 మంది మహిళల పేరిట జగనన్న ఇళ్లు అందించారు.

- శ్రీకాకుళం, పాతబస్టాండ్

ఆమేయం

ఖాదీ కాంతమ్మ..



ఈమె పేరు జల్లేపల్లి కాంతమ్మ. పొందూరు. వయసు 75. ఆరేళ్ల ప్రాయం నుంచి సంప్రదాయ ఖాదీ వస్త్రం తయారు చేస్తున్నారు. దేశంలోనే నూలును నాణ్యంగా వడికే నైపుణ్యం గల అతికొద్ది మంది వ్యక్తుల్లో కాంతమ్మ ఒకరు. తాను 75 ఏళ్ల వయసులో కూడా ఇంత ఆరోగ్యంగా జీవనం సాగిస్తున్నానని అంటే అది ఖాదీ పుణ్యమేనని గర్వంగా చెబుతారు కాంతమ్మ. గత ఏడాది స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఈమెకు ఢిల్లీ నుంచి ఆహ్వానం అందింది. ఎర్రకోటపై ప్రధానమంత్రి మోదీని కలిసి ముచ్చటించారు కాంతమ్మ. – పొందూరు

సాహిత్య సేవారంగాల్లో సత్తా



టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన బమ్మిడి అమ్మోజీ సాహిత్యం, సేవా రంగాల్లో తన సత్తా చాటుతున్నారు. ప్రస్తుతం ఈమె ప్రస్తుతం రణస్థలం మండలం కోష్ట సచివాలయంలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా ఎంఏ తెలుగు, ఎంఏ జర్నలిజం చేశారు. ఎంఏ ఇంగ్లీషు చేస్తున్నారు. మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఇద్దరు ఇంటర్ విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నారు. 20 మంది సెక్స్ వర్కర్ల జీవిత గాథలను అధ్యయనం చేసి విధివంచితులు అనే పుస్తకాన్ని రచించారు. అమ్ము కలం పేరుతో ఇప్పటి వరకు 378 కవితలు రచించి, 85 పుస్తక సమీక్షలు చేశారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు కవితోత్సవంలో పాల్గొని 24 గంటల 24 నిమిషాల, 24 సెకండ్ల పాటు నిర్విరామంగా జరిగిన కవి సమ్మేళనంలో భాగస్వాములయ్యారు. – శ్రీకాకుళం కల్చరల్



స్త్రీమూర్తి.. స్వయంశక్తి

మా ఇంటి మహాలక్ష్మి

- ఓటుతో జగనన్న రుణం తీర్చుకుంటామన్న మహిళలు
- 'సాక్షి' టాక్‌షోలో జగనన్న కాలనీ వాసుల ఆనందం

సాక్షి Talk Show

అక్కడి మహిళలంతా సొంతింటి యజమానులయ్యారు. పూరి గుడిసెల నుంచి కొందరు, అద్దె ఇళ్ల నుంచి మరికొందరు తమ శాశ్వత చిరునామా గల ఇంటిని సంపాదించుకున్నారు. ఆ ఆనందాన్నంతా 'సాక్షి' టాక్‌షోలో వ్యక్తపరిచారు. ప్రభుత్వం కట్టి ఇచ్చినది కేవలం ఇల్లు కాదని తమ జీవిత కాల స్వప్నమని అన్నారు. జలుమూరు మండలం చల్లవానిపేట-లింగాలవలస జగనన్న కాలనీ మహిళలు తెలిపిన అభిప్రాయాలివి. – జలుమూరు, పోలాకి

ఆర్థిక ఇబ్బందులు దూరమయ్యాయి



పథకాల రూపంలో నాకు రూ.లక్ష కంటే ఎక్కువ వచ్చింది. చిల్లర వస్తువుల వ్యాపారం చేసుకునే మాకు ఈ డబ్బుతో ఆర్థిక ఇబ్బందులు దూరమయ్యాయి. ప్రైవేటుగా అప్పులు తీసుకోవడం తగ్గింది. – గండిపల్లి లక్ష్మి.

వలస జీవులకు భరోసా



మేము రాజమండ్రి నుంచి ఇక్కడకు వచ్చాం. జగనన్న దయతో పక్కా ఇల్లు కట్టుకున్నాం. అమ్మ ఒడితో పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివిస్తున్నాం. మళ్లీ సీఎంగా జగనన్న కావాలి. – యడ్ల కుమారి

ఎప్పుడూ ఇంత మేలు జరగలేదు



నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఏ ప్రభుత్వమూ జనాలకు ఇంతగా మేలు చేయలేదు. మహిళల పేరుమీద స్థలం ఇచ్చి, రుణం ఇచ్చి, పట్టా రిజిస్ట్రేషన్ సైతం చేయించిన నాయకుడు జగనే. – కరగాన అప్పమ్మ

జగన్‌కు రుణపడిపోయాం



మేము వలసవచ్చి చల్లపేటలో ఏళ్లుగా అద్దెకు నివాసం ఉంటున్నాం. సొంతిల్లు కట్టుకునే స్తోమత లేని మాకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారు. ఆయనకు రుణపడిపోయాం. – ఆకుల మీనా

ప్రతి పథకంలోనూ..



ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకంలోనూ మహిళల సంతకం ఉంటుంది. అన్ని రకాలుగా మహిళలను ఆదుకుంటున్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నారు. – సొనబోయిన పద్మ

ప్రభుత్వంపై నమ్మకం



పథకాల లబ్ధి పొందిన ప్రతి మహిళకూ ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉంది. అదేస్థాయిలో ప్రభుత్వం కూడా ఆదుకుంటోంది. – పల్ల సుమతి,

నమ్మలేకున్నాను..



మాది ఒడిశా. 15 ఏళ్ల కిందట భర్తతో ఇక్కడకు వచ్చాను. నా భర్త మృతి చెందాక సొంతూరు వెళ్లలేక ఇక్కడ ఇంటి అద్దెలు కట్టలేక నరకం చూశాను. అలాంటి సమయంలో సీఎం వైఎస్ జగనన్న మాబోటి వారి పాలిట దేవుడయ్యారు. స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి సాయం చేశారు. ఇప్పుడు నాకంటూ ఓ ఇల్లు వచ్చింది. ఇది ఇంకా నమ్మలేకున్నాను. జగనన్న తోడుగా ఉంటే మా లాంటి పేదలకు నిత్యం పండగే. – బెహరా పుష్ప




మా పాలిట దేవుడు

జగనన్న మా లాంటి పేదల పాలిట దేవుడు. అప్పట్లో టీడీపీ వారు కేవలం వారి కార్యకర్తలకే పథకాలు ఇచ్చుకునే వారు. ఇప్పుడు ఆ వివక్ష లేదు. మాకు అమ్మ ఒడి అందుతోంది. వీటితో పిల్లలను చక్కగా చదివించుకుంటున్నాం – తిర్లంగి లక్ష్మి,

ఆమేయం

మన కీర్తి పతాక



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం కీర్తి పతాకాన్ని దేశవిదేశాల్లో సగర్వంగా ఎగురేసిన క్రీడాకారుల్లో మహిళలే అధికంగా ఉన్నారు. వారిలో అగ్రగణ్యురాలు కరణం మల్లేశ్వరి. ఆమదాలవలసకు సమీపంలో ఉన్న వూసవానిపేట గ్రామం ఆమె స్వస్థలం. 2000 సంవత్సరంలో సిడ్నీ ఒలింపిక్స్‌లో భారత్‌కు కాంస్య పతకం సాధించి దేశం దృష్టిని జిల్లా వైపు తిప్పారు. అంతే కాదు 1994, 1995లలో 54 కేజీల విభాగంలో రెండుసార్లు వరల్డ్ టైటిల్ సాధించారు. 1994లో ఇస్తాంబుల్‌లో జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. 1999లో ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ ఖేల్ రత్న, 1994లో అర్జున అవార్డు, 1999లో పద్మశ్రీ అవార్డులు వరించాయి. 2021లో ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్(వీసీ)గా నియమితులయ్యారు. ఇటీవల ప్రతిష్టాత్మక వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు.

విద్యా 'లక్ష్మి'



ఆగస్టు 15న జన్మించిన స్వరాజ్య లక్ష్మి.. పిల్లల పాలిట మహాలక్ష్మిగా కీర్తినందుకుంటున్నారు. హయాతినగరంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న జి.స్వరాజ్య లక్ష్మి విభిన్న రంగాల్లో తన విద్యార్థినులను ప్రోత్సహిస్తున్నారు. విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన వసతి, భోజన ఏర్పాట్లు కల్పిస్తూ యోగా, ఆటలు, పాటలతో పిల్లలను ఆరోగ్యవంతులను చేస్తున్నారు. మరోవైపు కళలు, సంగీతంలోనూ ఆమె తన ఇష్టాన్ని కొనసాగిస్తున్నారు. అన్నమయ్య కీర్తనలను, భగవద్గీత శ్లోకాలను అనేక ప్రదర్శనల్లో ఆలపించారు. ఎన్నో అవార్డులు, మరెన్నో రివార్డులను అందుకున్నారు.

అతివలకు అగ్రతాంబూలం

- జిల్లాకు నాలుగో ఏడాది చేయూతలో రూ.332.46 కోట్లు జమ
- జిల్లాలో 1,77,314 మందికి లబ్ధి



నమూనా చెక్కును అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. వైఎస్సార్ చేయూత నాల్గో ఏడాది కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ గ్రామం నుంచి గురువారం ప్రారంభించారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా విద్యాసాగర్, రాష్ట్ర కళింగ వైశ్య, తూర్పు కాపు, పొందర, కాపు కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు. విద్యా సాగర్ మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం నాల్గో ఏడాదిలో జిల్లాలో 1,77,314 మంది లబ్ధిదారులకు రూ.332.46 కోట్లను జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ పాదయాత్రలో మహిళల కష్టాలు గమనించిన వైఎస్ జగన్ ప్రభుత్వ పథకాలన్నీ మహిళలకు అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి కృల్లి కపారాణి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మూల కృష్ణవేణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని కొనియాడారు.

కార్యక్రమంలో లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్, పొందర కార్పొరేషన్ చైర్ పర్సన్ రాజాపు హైమావతి, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బాల మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రుణపడి ఉంటాం



నాకు మూడుసార్లు చేయూత డబ్బు వచ్చింది. ఈ నగదుతో విడతల వారీగా ఆరు ఆవులు కొనుగోలు చేసుకొని, పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకున్నాను. మహిళలంతా సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటారు.
– కొయ్యాన రామలక్ష్మి, జీఆర్ పురం, రణస్థలం

కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇక రెగ్యులర్

- జిల్లా వైద్యారోగ్య శాఖలో 124 మంది ఉద్యోగులకు రెగ్యులర్



రెగ్యులర్ అయిన కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లు

అరసవల్లి: ఏళ్ల తరబడి చేసిన నిరీక్షణ ఇన్నాళ్లకు ఫలించింది. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల్లో అర్హులందరికీ రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లా వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్ విధానంలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 124 మంది ఉద్యోగుల సర్వీసులు రెగ్యులర్ అయ్యాయి. ఈ అంశంపై గత ఏడాది డిసెంబర్‌లో కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి గురువారం జీఓ జారీ చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో వైద్యారోగ్య శాఖలో మొత్తం 238 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల ధ్రువీకరణ పత్రాల స్వీకరణను చేపట్టగా, ఇందులో 177 మంది మాత్రమే పత్రాలను సక్రమంగా అప్‌లోడ్ చేశారు. వీరిలో హెల్త్ అసిస్టెంట్లు 107 మంది, ల్యాబ్ టెక్నీషియన్లు-05, ఫార్మసిస్టులు – 04 మందితో పాటు 8 మంది ఏఎన్ఎంలను రెగ్యులర్ చేస్తూ జీఓ జారీ అయ్యింది. మరో 53 మంది పత్రాలను హోల్డ్‌లో ఉంచారు. సరైన పత్రాలు సమర్పించిన అనంతరం వీరి సర్వీసును కూడా రెగ్యులర్ చేసే అవకాశాలున్నాయని వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

రేపు,ఎల్లుండి కిరణ దర్శనం

అరసవల్లి: ఆదిత్య క్షేత్రంలో అద్భుత కిరణ దర్శనానికి వేళయ్యింది. స్వామి వారి గర్భాలయంలో నేరుగా మూలవిరాట్టుపై తొలి సూర్యకిరణాలు తాకే దృశ్యం కనిపించనుంది. ఈ మేరకు ఈ నెల 9,10 తేదీల్లో సూర్యోదయ సమయంలో తొలి సూర్యకిరణాలు స్వామి మూలవిరాట్టును స్పృశించనున్నాయని, ఈ మేరకు ఈ రెండు రోజుల్లో వేకువజాము నుంచే భక్తుల దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ డీఎల్‌వీ రమేష్‌బాబు, ప్రధానార్చకులు ఇప్పిలి శంకర శర్మలు తెలియజేశారు.

గిరిజన గ్రామాల్లో టీడీపీకి భారీ షాక్



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్

టెక్కలి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు పెరుగుతున్నాయి. మేఘవరం పంచాయతీ గిరిజన గ్రామాల నుంచి టీడీపీకి భారీగా షాక్ తగిలింది. ఇదే పంచాయతీ నుంచి సుమారు 150 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. టెక్కలి ఎమ్మెల్సీ కార్యాలయ వద్ద గురువారం ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ సమక్షంలో మేఘవరం పంచాయతీ నుంచి 150 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందడంతో, సంక్షేమ పాలనకు ఆకర్షితులై చేరినట్లు ఆయా గ్రామాల ప్రజలు వెల్లడించారు. ధవళ రామయ్య, బమ్మిడి డిల్లేశ్వరావు, ధవళ ధర్మారావు, ధవళ సూర్యనారాయణ, రోణంకి చిట్టిబాబు, గేదెల శంకర్‌రావు, జన్ని పోతయ్య, అడ్డ్యాడ అప్పలస్వామి, లావ గొరేషు, గూరాడి పాపమ్మ తో పాటు 150 కుటుంబాల వారు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ...దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత గిరిజనులకు శాశ్వత భూ హక్కు కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ పాలనలో గిరిజనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించడమే కాకుండా మారుమూల ప్రాంతాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ పులిబంద ధనలక్ష్మి, ఎంపీటీసీ జన్ని మంగమ్మ తో పాటు నాయకులు చింతాడ గణపతి, డి.కామన్న, జె.చంద్రరావు, ఎస్.హరినారాయణ, జపాన్, తుపాన్, చిన్నారావు, బి.తులసీరావు, కె.అజయ్, ఎస్.మోహన్, పి.వైకుంఠరావు, రాజుతో పాటు మేఘవరం పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

'మళ్లీ వైఎస్ జగనే సీఎం'




పార్టీలో చేరిన వారితో ధర్మాన కృష్ణదాస్, దువ్వాడ శ్రీనివాస్, తిలక్ తదితరులు

జలుమూరు: రాష్ట్రంలో అన్ని వర్గాల మద్దతుతో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కానున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం శ్రీముఖలింగం గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి సుమారు 50 కుటుంబాల వారు చేరారు. వీరికి కృష్ణదాస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సమష్టి కృషితో పనిచేస్తే రానున్న ఎన్నికల్లో విజయం సాధించగలమన్నారు. పార్టీ చేరిన వారిలో పాగోటి శ్రీదేవి, పరమేశ్వరి, నారాయణమ్మ, యడ్ల పద్మావతి, పల్లి చిన్నమ్మడు, అనసూయ, రామలక్ష్మి, గంగరావు అమ్మన్న, సుభద్రమ్మ, సోమేష్, పొండి ఏకాశి, సరోజనమ్మ, శంకరి, మజ్జి మల్లేశు, వెంకటరావు, సింహాచలం, మాధవ, రంజిత, పాత్రకొండ లక్ష్మీనారాయణ, వందనమ్మ, రమేష్, స్వర్ణమ్మ, పొన్నాడ కుడ్డ, బెండి శ్రీరాము, బి.సింహాచలం, పొందర బాల కృష్ణ, ఇర్రి లక్ష్మీనారాయణ, సుదర్శన పాణిగ్రాహి, లక్ష్మీనారాయణ పాణిగ్రాహి, అనంత పాడి, మల్లిపురం ప్రసాద్, జలుమూరు గోపి, శిమ్మ అప్పన్న, పద్మావతి దాస్, రాజకుమారి దాస్, సూర్యనారయణ దాస్, కైలాస పాడి, కృష్ణ చంద్ర పాణి గ్రాహి, శ్రీనివాస్ పాణిగ్రాహి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్, బీసీ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణ చైతన్య, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఆలయ చైర్మన్ బసవ వెంకటరమణ, ఎంపీటీసీ కె.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో రాష్ట్రంలో తొలిస్థానం



అరసవల్లి: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డుల పంపిణీలో రాష్ట్రంలోనే జిల్లాకు ప్రథమ స్థానం దక్కిందని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాశరావు తెలియజేసారు. ఈ మేరకు ఆయన గురువారం 'సాక్షి'తో మాట్లాడుతూ రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే వీలున్న ఈ స్మార్ట్ హెల్త్ కార్డుల జారీ జిల్లాలో శరవేగంగా జరుగుతోందని వివరించారు. జిల్లాలో మొత్తం 6,39,427 కార్డులను కేటాయించగా, ఇప్పటివరకు 5,09,434 కార్డులను అర్హులకు అందించామని ప్రకటించారు. దీంతో 79.7 శాతంతో రాష్ట్రంలోనే తొలిస్థానంలో నిలిచినట్లుగా ప్రకటించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి తదితరుల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శత శాతం పంపిణీకి చర్యలు చేపడుతున్నామని ప్రకటించారు.

అరుదైన కోతుల అక్రమ రవాణా



కాశీబుగ్గ రేంజ్ ఆఫీస్‌లో ఉన్న సౌతాఫ్రికా కోతులు

కాశీబుగ్గ: అరుదైన కోతుల అక్రమ రవాణాను అధికారులు అడ్డుకున్నారు. మంచు పర్వతాల్లో జీవనం సాగించే అరుదైన మౌంటైన్ మంకీలను తరలిస్తుండగా కాశీబుగ్గ ఫారెస్టు అధికారులకు పట్టుబడ్డాయి. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ఇచ్ఛాపురం బోర్డర్ వద్ద తనిఖీలు చేస్తుండగా కోతులను పంజరాల్లో బంధించి తీసుకెళ్తుండడం కనిపించింది. వెస్ట్ బెంగాల్ రిజిస్ట్రేషన్ కలిగిన కారులో కోల్‌కతా నుంచి చెన్నైకు వీటిని తరలిస్తుండగా అధికారులు పట్టుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తరలింపునకు ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించడంతో అటవీ అధికారులకు అప్పగించారు. ఇచ్ఛాపురం బోర్డర్ నుంచి కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి అదే కారులో తీసుకువచ్చారు. కారును సీజ్ చేశామని కారులో ఉన్న ముకేష్, పి.ధనుంజయ్‌లను అదుపులోకి తీసుకున్నామని, రెండు కోతులను విశాఖ జూకు తరలిస్తామని కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజర్ మురళీకృష్ణ అన్నారు. వీటిని ఎలా తీసుకువచ్చారో విచారణ చేస్తున్నామని చెప్పారు.

తహసీల్దార్ రమణయ్య కుటుంబానికి రూ.50 లక్షలు



చెక్కును అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: కొమ్మాదిలో గత నెల 3న హత్యకు గురైన నందిగాం మండలం దిమ్మిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య కుటుంబానికి రూ.50 లక్షలు అందజేశారు. పెదపాడులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ చేతులమీదుగా ఈ చెక్కును గురువారం అందజేశారు. తహసీల్దార్ హత్య వార్తను ధర్మాన సోదరులు సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన రూ.50 లక్షల చెక్కును మృతుని భార్య అనూషకు అందసేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్, ఉద్యోగులు పాల్గొన్నారు.